11న మెగా జాబ్ మేళా

అబిడ్స్, జనవరి 9 : పాతబస్తీలోని గుల్జార్ ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 11వ తేదీన ఓల్డ్ సిటీ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు డెక్కన్ బ్లాస్టర్స్ చైర్మన్ మన్నన్‌ఖాన్ ఇంజినీర్ తెలిపారు. 11వ తేదీన ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని పది నుంచి డిగ్రీ చదివిన వారు పాల్గొనవచ్చని తెలిపారు.

డీసీ సమావేశం

అంబర్‌పేట, జనవరి 9: అంబర్‌పేట నియోజకవర్గం బూత్ లెవెల్ సూపర్‌వైజర్లతో సర్కిల్ డీసీ మారుతీ దివాకర్ మంగళవారం అంబర్‌పేట ఇండోర్ స్టేడియంలో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో ఇళ్లు మారిన వారు, చనిపోయిన వారి వివరాలను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి కుస్తీ పోటీలు

కార్వాన్, జనవరి 9 : తెలంగాణ హిందూ యువసేన అధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ శివ మార్కండేయ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ 2వ టోర్నమెంట్ నేటి నుంచి ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకుడు ఉత్తరపల్లి దయానంద్ తెలిపారు. తాళ్లగడ్డలోని రాజ లింగయ్య కబడ్డీ స్టేడియంలో ఈ నెల 10 నుంచి 13 వరకు నిర్వహించే ఈ కుస్తీ టోర్నమెంట్ కోసం మంగళవారం కుస్తీ పోటీల్లో పాల్గొనే వారు తమతమ పేర్లను నమోదు చేసుకున్నట్లు నిర్వాహకుడు ఉత్తరపల్లి దయానంద్ తెలిపారు.

రోడ్డు తవ్వి.. చోద్యం చూస్తున్నారు..

రాంనగర్-పార్శిగుట్ట ప్రధాన మార్గంలో రాంనగర్ చౌరస్తా వద్ద తవ్విన రోడ్డు

- రాంనగర్-పార్శిగుట్ట మార్గంలో వాహనదారుల ఇక్కట్లు

ముషీరాబాద్, జనవరి 9 : రాంనగర్-పార్శిగుట్ట ప్రధాన మార్గంలో రోడ్డును తవ్వి మూడు నెలలు గడుస్తున్నా కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూడు నెలల క్రితం డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం కోసం భారీగా తవ్వకాలు చేపట్టిన అధికారులు పనులు పూర్తి చేసి రోడ్డు నిర్మాణం చేపట్టకుండా పత్తాలేకుండా పోయారు. దీంతో పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి వాహనదారులు, స్థానికంగా నివాసముంటున్న వారు ఇబ్బందులు పడుతున్నారు.

అధికారుల సమన్వయ లోపం..

జలమండలి, జీహెచ్‌ఎంసీ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో రోడ్డు నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. జలమండలి అధికారులు మూడు నెలల క్రితం డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం చేపట్టడానికి రాంనగర్ బ్రహ్మంగారి టెంపుల్ కమాన్ నుంచి చౌరస్తా వైపు పార్శిగుట్ట ప్రధాన మార్గంలో రోడ్డును తవ్వారు. పైపులైన్ పనులు పూర్తయి నెలలు గడుస్తున్నా తిరిగి రోడ్డు నిర్మాణం చేపట్టడం లేదు. మరో వైపు బ్రహ్మంగారి టెంపుల్ కమాన్ నుంచి సెయింట్ పాయిస్ స్కూల్ వైపు రోడ్డును తవ్వి పైపులైన్ నిర్మాణం చేపట్టకుండా రెండు నెలలుగా జలమండలి అధికారులు చోద్యం చూస్తున్నారు. అయితే స్థానికులు ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న పైపుల సామర్థ్యం సరిపోదని, పెద్ద పైపులు వేయాలని కోరుతున్నారంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారు.

వారంలో పనులు చేపడతాం

బ్రహ్మంగారి టెంపుల్ కమాన్ వద్ద పైపులైన్ నిర్మాణ పనులు వారం రోజుల్లో పూర్తి చేస్తాం. అనంతరం రోడ్డు నిర్మాణం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటాం. పైపులైన్‌ల సామర్థ్యం పెంపు ప్రతిపాదన నేపథ్యంలో రోడ్డును తవ్వి పనులు నిలిపివేయాల్సి వచ్చింది.

– మోహన్‌రాజ్, జలమండి డీజీఎం ముషీరాబాద్

నల్లకుంటలో మేరు సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్లు వై.అమృత, కన్నె ఉమారమేశ్‌యాదవ్ తదితరులు

మేరు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

అంబర్‌పేట, జనవరి 9 : నల్లకుంట డివిజన్ శివానందనగర్‌లో మేరు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను డివిజన్ కార్పొరేటర్ వై.అమృత, కాచిగూడ డివిజన్ కార్పొరేటర్ కన్నె ఉమాయాదవ్‌లతో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేరు కులస్తుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

దహనసంస్కారాలకు చెక్కు అందజేత

అంబర్‌పేట నియోజకవర్గ వ్యాప్తంగా నిరుపేదల దహన సంస్కారాలకు ప్రతి నెలా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ శ్మశాన వాటికకు తన సొంత నిధులు వెచ్చిస్తున్న విషయం తెలిసిందే, ఇందులో భాగంగా గత డిసెంబర్ నెలకు సంబంధించి 35 మంది పేదల దహన సంస్కారాల కుఖర్చైన మొత్తం రూ.1లక్షా 57 వేల విలువగల చెక్కును మంగళవారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హిందూ శ్మశాన వాటిక కార్యదర్శి కుమార్‌కు అందజేశారు.

– గోల్నాక, జనవరి 9

ప్రమాదాల నివారణలో విద్యార్థులే కీలకం

కాచిగూడ, జనవరి 9: వాహనాలు నడిపే విద్యార్థులు ట్రాఫిక్ పోలీసులు సూచించిన రూల్స్ పాటిస్తే ప్రమాదాలు జరుగవని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏసీపీ జి.శంకర్‌రాజు విజ్ఞప్తి చేశారు. బేగంపేట ట్రాఫిక్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో బర్కత్‌పురలోని శ్యామలాదేవి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా శంకర్‌రాజు హాజరై మాట్లాడుతూ.. ప్రమాదాలను నివారించడంలో యువత ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హేమమాలిని, రమ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు

- బర్కత్‌పుర డిపోలో వనభోజనాలు

బర్కత్‌పుర డిపోలో మంగళవారం ఉద్యోగ, కార్మికులకు వనభోజనాలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్.ఎం వరప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డిప్యూటీ ఆర్ఎం జగన్, బర్కత్‌పుర డిపో మేనేజర్ ఎం.వేణుగోపాల్, డిపో సిబ్బంది పాల్గొన్నారు. – కాచిగూడ, జనవరి 9

అద్దె బకాయిలు చెల్లించక పోవడంతో దుకాణాలు ఖాళీ చేయించిన అధికారులు

చిక్కడపల్లి ,జనవరి8 : చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించిన దుకాణదారులు అద్దె బకాయిలు చెల్లించక పోవడంతో ఎండోమెంట్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు మంగళవారం ఖాళీ చేయించారు. ఆ శాఖ సహాయ కమిషనర్ ఎ.బాలాజీ, ఇన్‌స్పెక్టర్ సురేఖ, సురేందర్ రావుల, దేవాలయం ఈఓ రామాంజనేయులు, ఆలయ వ్యవస్థాపక వంశీయుడు జి.శ్రీనాథ్‌గౌడ్ పర్యవేక్షణలో చిక్కడపల్లి పోలీసులు మూడు షాపులను ఖాళీ చేయించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సురేఖ మాట్లాడుతూ.. అద్దెకు సంబంధించిన బకాయిలు చెల్లించక పోవడంతో మొత్తం నాలుగు షాపులు తొలగించాలని ఎండోమెంట్ ట్రిబ్యునల్ ఆదేశాలు ఇచ్చిందని, ఇందులో రేషన్ షాపు ఉండడంతో గడవు ఇ్వడం జరిగిందన్నారు. మిగితా మూడు షాపులను ఖాళీ చేయించి నోటీసులు అంటించినట్లు తెలిపారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆర్టీసీ కార్మికులకు సమస్యలు పరిష్కరించాలని టీఎస్ ఆర్టీసీ స్టాఫ్, వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) రాష్ట్ర కార్యదర్శి రాజిరెడ్డి మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతి తప్రం ఇచ్చారు. విలీన ప్రక్రియ పూర్తి చేసిన అపాయింట్ డేట్ ప్రకటించాలని కోరినట్టు పేర్కొన్నారు.

– చిక్కడపల్లి, జనవరి 9

కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఆర్టీవో జాయింట్ కమిషనర్ సి.రమేశ్ మంగళవారం సౌత్‌జోన్ ఆర్టీవో కార్యాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో సదానందం, మోటర్ వాహికల్ ఇన్‌స్పెక్టర్ టీవీ రావు, సాల్‌మన్‌రాజ్, అమర్‌నాథ్, సురేశ్, అసిస్టెంట్ ఆఫీసర్లు హరి ప్రసాద్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

– చాంద్రాయణగుట్ట, జనవరి 9

బహుమతులను అందజేస్తున్న ట్రస్ట్‌బోర్డు చైర్మన్ వెంకట్‌రావు,అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు

తెలంగాణ విశిష్టతను తెలుసుకోవాలి

కాచిగూడ, జనవరి 9: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ మ్యాడం వెంకట్‌రావు పిలుపునిచ్చారు. సంకాంత్రి పండుగను పురస్కరించుకుని తెలంగాణ మున్నూరుకాపు మహాసభ మహిళా కమిటీ ఆధ్వర్యంలో కాచిగూడ మున్నూరుకాపు భవన్ ప్రాంగణంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో నగర వ్యాప్తంగా మహిళలు పాల్గొని తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ముగ్గులు వేసి ప్రతిభను చాటుకున్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులను ట్రస్ట్‌బోర్డు చైర్మన్ వెంకట్‌రావు, తెలంగాణ మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ కమిటీ అధ్యక్షురాలు సుజాత, ఆకుల నగేశ్, ప్రదీప్, చెపూరి, హరీశ్, ఎ.నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

భర్త మరణం.. భార్య ఆత్మహత్య

ఆత్మసింగ్ (ఫైల్)

అబిడ్స్, జనవరి 9 : భర్త మరణాన్ని తట్టుకోలేక భార్య ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళ్‌హాట్ పరిధిలో జరిగింది. ఎస్ఐ సాయికృష్ణ కథనం ప్రకారం.. రహీంపురా నివాసి అమన్‌కుమార్ సింగ్ (34), ఆరాంఘర్ కాలనీలో ఉండే ఆత్మసింగ్ 15 ఏండ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు.వీరికి రోనక్(14), రిత్విక్ (13) ఇద్దరు పిల్లలున్నారు. కాగా గచ్చిబౌలిలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ ధూళ్‌పేట్‌లో పలు వ్యాపారాలు చేస్తున్న అమన్ కుమార్ సింగ్ గతనెల 26వ తేదీన బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతిచెందాడు. గత 14 రోజులుగా భర్త మరణాన్ని జీర్ణించుకోలేక భార్య ఆత్మసింగ్ డిప్రెషన్‌లోకి వెళ్లిపోయింది. భర్త మరణం తరువాత తన తల్లిదండ్రుల ఇంట్లో ఉంటున్న ఆమె మధ్యాహ్నం 2 గంటల సమయంలో గదిలోకి వెళ్లి చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకుంది. తల్లి, స్థానికులు గమనించి తలుపులు పగులగొట్టి సమాచారాన్ని పోలీసులకు అందించడంతో ఆమెను ఉస్మానియా దవాఖానకు తరలించారు. కాగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పారు. ఈ మేరకు మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ సాయికృష్ణ కేసు నమోదుచేసుకుని దార్యాప్తు చేస్తున్నారు.

లూయిస్‌బ్రెయిలీకి ఘన నివాళి

లూయిస్‌బ్రెయిలీ చిత్ర పటానికి నివాళులర్పించిన జస్టిస్ నాగ మారుతీ శర్మ

ముషీరాబాద్, జనవరి 9: చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా మంగళవారం అంధుల ఆరాధ్యుడు లూయిస్‌బ్రెయిలీ సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో జస్టిస్ నాగమారుతీశర్మ ముఖ్య అతిథిగా పాల్గొని లూయిస్‌బ్రెయిలీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంధుల కోసం ప్రత్యేక లిపిని రూపొందించిన లూయిస్‌బ్రెయిలీ జీవితం ప్రతి ఒక్కరికీ ప్రేరణ ఇస్తుందన్నారు. అంధులు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రత్యేక లిపి అందుబాటులోకి తీసుకువచ్చిన లూయిస్ అంధుల ఆశాజ్యోతిగా నిలిచాడని కొనియాడారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల వేదిక నాయకుడు కె.నాగేశ్వరరావు, నగర దివ్యాంగుల సంస్థ అధ్యక్షుడు శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవులు కేటాయించాలి

తెలుగు యూనివర్సిటీ, జనవరి 9: గవర్నర్ కోటా కింద కాంగ్రెస్ పార్టీ నాయీబ్రాహ్మణులకు ఎమ్మెల్సీ సీటు కేటాయించాలని నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ నాగరాజు డిమాండ్ చేశారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని ఆడిటోరియంలో మంగళవారం జరిగిన రాష్ట్ర నాయీబ్రాహ్మణ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ సభలో నాగరాజు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా బాటసింగారంలో గత ప్రభుత్వం కేటాయించిన రెండు ఎకరాల స్థలంలో భవన నిర్మాణానికి రూ. 2 కోట్ల నిధులు కేటాయించారని ప్రస్తుత ప్రభుత్వం వెంటనే ఆ నిధులు విడుదల చేసి నిర్మాణం చేపట్టాలని కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీ అడిషనల్ రిజిస్ట్రార్ ఎస్. రామానందస్వామి, నాయీబ్రాహ్మణ నాయకులు కొరటాల యాదగిరి, పాల్వాయి శ్రీనివాస్, సూర్యనారాయణ, నాగరాజు, శ్రీధర్, సుధాకర్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, జనవరి 9: ఆజామాబాద్ డివిజన్ 11కేవీ బౌద్ధనగర్, జామై ఉస్మానియా, విద్యానగర్, సుందర్ నగర్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా బుధవారం(నేడు) పలుచోట్ల ఉదయం 9:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ ఎం.విజయ భాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ద్విచక్ర వాహన దొంగల అరెస్టు

కార్వాన్, జనవరి 9: ఇద్దరు వాహన దొంగలను తీసుకొని వారి నుండి 5 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్న ఈ ఘటన గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ముజీబ్ రెహ్మాన్ కథనం ప్రకారం.. ఫస్ట్ లాన్సర్ ప్రాంతానికి చెందిన అహ్మద్ ఖాన్ (20) బజార్‌ఘాట్‌కు చెందిన సల్మాన్ సయ్యద్(22)లను అదుపులోకి తీసుకొని విచారించగా బైక్ చోరీలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నారు. వీరి నుంచి 5 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు.

సౌత్‌జోన్ జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో ప్రజావాణి

ప్రజావాణిలో మాట్లాడుతున్న సౌత్‌జోన్ మున్సిపల్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న

చాంద్రాయణగుట్ట, జనవరి 9: ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సౌత్ జోన్ మున్సిపల్ జోనల్ కమిషనర్ టి.వెంకన్న అన్నారు. మంగళవారం దక్షిణ మండలం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వివిధ అంశాలపై ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్కార్ అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేసేలా కృషి చేస్తామని అన్నారు. ఇటీవలే మున్సిపల్ శాఖకు అప్పగించిన ఆరు గ్యారంటీల దరఖాస్తుల ఫారాలను ఆన్‌లైన్ చేసే పనిలో సిబ్బంది ఉన్నారని అన్నారు. సామాన్య జనం ఏవరికీ డబ్బులు ఇవ్వరాదని, ఏవరైనా డబ్బులు అడిగితే అధికారుల దృష్టికి తీసుకువస్తే చట్టాపరంగా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ వేగవంతం

విక్టోరియా ప్లేగ్రౌండ్ హాలులో ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్న ఆపరేటర్లు

అబిడ్స్, జనవరి 9: ఆరు గ్యారంటీల్లో భాగంగా ప్రభుత్వం ఆహ్వానించిన దరఖాస్తుల ఆన్‌లైన్ డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. గోషామహల్ నియోజకవర్గంలోనని ఆరు డివిజన్లలో 4 చొప్పున కేంద్రాలను ఏర్పాటు చేసి, మొత్తం 24 కేంద్రాల ద్వారా 46 వేల పైచిలుకు దరఖాస్తుల డేటా ఎంట్రీకి జీహెచ్‌ఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు మంగళవారం ఇసామియాబజార్ విక్టోరియా ప్లేగ్రౌండ్‌లోని ఇండోర్‌హాల్‌లో ఈ డేటా ఎంట్రీ చేపడుతున్నారు. ఆయా దరఖాస్తుల వివరాలను 50 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఆన్‌లైన్ చేయిస్తున్నారు. ఖైరతాబాద్ జోన్ జోనల్ కమిషనర్ వెంకటేశ్‌దోత్రే ఆదేశాల మేరకు 14వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బాలయ్య పర్యవేక్షణలో డేటా ఎంట్రీ కొనసాగుతుంది. ప్రభుత్వం విధించిన గడువు తేదీలోపు ఆన్‌లైన్ పూర్తయ్యేలా శ్రద్ధ తీసుకుంటున్నట్లు డిప్యూటీ కమిషనర్ బాలయ్య వెల్లడించారు.

తిరుమల తిరుపతి దేవాస్థానం సలహా కమిటీ హైదరాబాద్, కరీంనగర్ జిల్లాల వైస్ చైర్మన్‌గా గోషామహల్‌కు చెందిన మెట్టు రాఘవేంద్ర పదవీ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో సలహా కమిటీ చైర్మన్ రవి ప్రసాద్, ఏఈఓ రమేశ్, కోమటిరెడ్డి లక్ష్మి, మొట్టు ప్రసాద్ పాల్గొన్నారు. – అబిడ్స్, జనవరి 9

తాగిన మైకంలో హల్‌చల్

మెహిదీపట్నం జనవరి 9: తాగిన మైకంలో ఓ వ్యక్తి ట్రాన్స్‌ఫార్మర్‌పైకి ఎక్కి హల్‌చల్ చేశాడు. స్థానికుల అప్రమత్తతో ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ఘటన లంగర్‌హౌస్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు కథనం ప్రకారం.. అత్తాపూర్‌లో నివసించే ఉపేందర్ మంగళవారం సాయంత్రం లంగర్‌హౌస్ బస్టాప్ సమీపంలో ఉన్న ఆనంద్‌వైన్స్ ఎదురుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌పైకి ఎక్కాడు. స్థానికులు గమనించి అతడిని కిందకు దించారు. ఆ సమయంలో స్వల్ప విద్యుత్ షాక్ తగలడంతో అతడు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకున్న పోలీసులు అతడిని ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

కత్తితో సంచరిస్తున్న రౌడీషీటర్ అరెస్ట్

మెహిదీపట్నం జనవరి 9: కత్తితో సంచరిస్తున్న రౌడీషీటర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన ఆసిఫ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ జాహెద్‌తో కలిసి వివరాలను వెల్లడించారు. ఆసిఫ్‌నగర్ సయ్యద్ అలీగూడలో నివసించే మహ్మద్ షరీఫ్ అలియాస్ డీఎస్‌పీ షరీఫ్ (42) ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్‌గా నమోదై ఉన్నాడు. ఇతడు సోమవారం సాయంత్రం ఆసిఫ్‌నగర్‌లో కత్తితో సంచరిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

పైప్‌లైన్ ప్యాచ్‌వర్క్ పనుల పరిశీలన

అంబర్‌పేట, జనవరి 9: బాగ్ అంబర్‌పేట డివిజన్‌లోని మందుల బస్తీలో డ్రైనేజీ పైప్‌లైన్ ప్యాచ్‌వర్క్ పనులను డివిజన్ కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్తీవాసులకు ఇబ్బంది కలుగకుండా ప్యాచ్‌వర్క్ పనులు చేయాలని అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఈ పేర్రాజు, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, నాయకులు పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ పథకాల ప్రచారం

అంబర్‌పేట, జనవరి 9: అంబర్‌పేట నియోజకవర్గం, నల్లకుంట డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక కోరంటి చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం అర్హులైన వారందరికీ ఉజ్వల గ్యాస్ పథకం, ఆధార్ అప్డేట్స్, జనధన్ యోజన అప్లికేషన్ల స్వీకరణ, ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్. గౌతంరావు, మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, కార్పొరేటర్ వై.అమృత, నాయకులు శ్యాంరాజ్, అజయ్‌కుమార్, మధుయాదవ్, మహేందర్, లక్ష్మణ్, కిశోర్, ఈశ్వర్, చంద్రకాంత్‌యాదవ్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

It is hereby informed to the public that my client A. Dayakar Reddy S/o. late A. Ram Reddy, aged about 69 Years, Occ: Retd. Govt. Servant, R/o. of Plot No.101, Divyanagar, Kachevani Singaram (V); Ghatkesar (M); Medchal-Malkajgiri Dt-500088 intends to sell his Flat No. 404, 4th Floor, admeasuring 1101 Sq. ft, on Plot. No.5,6 & 7 in Sy.No. 165, 166, 169 to 173, 190 & 191, situated at Sri Sai Rajendra Pinnacle, Street No. 4, Ashoknagar, Hyderabad-500 029, which he got vide Regd. Doc. No.4840/2017 of O/o SRO, Chikkad pally, Hyderabad, as gifted by his wife, Smt. A. Vasantha. The full details of original property and development agreements are available in the said Regd Document.

If any person having any objection in respect of said property in any manner or otherwise, how so ever are requested to inform the same in writing to the undersigned within 14 days from the date of this Public Notice, failing which no claims will be entertained.

Sd/- MADAN GOPAL
ADVOCATE
Office at: opp Govt.School, Beside Kushaiguda Bus Stop, Kushaiguda, Hyderabad.
Cell.No.9849860217
madankodangal@gmail.com